

# మీనాక్షి వలపు

రచన : డి. కృష్ణమోహన్

"మీనాక్షీ..." పిలిచాడు శేఖరం. కాని చూసీ చూడనట్లు తలవంచుకుని చకచకా వెళ్ళిపోయింది పెళ్లి కూతురు మీనాక్షి. ఖిన్నుడైనాడు శేఖరం. బాధ కలిగింది. మీనాక్షి యిలా ప్రవర్తిస్తుందని అనుకోలేదు. నిజంగా యిలా మారివుంటుందని తెలిస్తే పెళ్ళికి మద్రాసు నుంచి హైదరాబాదు వచ్చేవాడే కాదు... చెట్టుక్రింద అలాగే నుంచున్నాడు చేతిలో కాగితం సంచీతో. తను దురుద్దేశంతో పిలవలేదు మీనాక్షిని. గతం జ్ఞప్తికి తేవడానికి ప్రయత్నించే వుద్దేశంతో కూడా పిలవ లేదు. కేవలం ఆమెకు పెళ్లి బహుమతిగా తను తెచ్చిన నూట పాతిక రూపాయల బెనారస్ చీరె, ఫ్రెంచి వెల్వెట్ జాకెట్టు తన చేతిమీదుగా అమె కివ్వాలన్న సదుద్దేశంతోనే పిలిచాడు. కాని ఆమె చూసికూడా వినీ విని పించుకోనట్లు పోవడం బాణంలాగా తగిలింది. నలుగురూ చూస్తారేమోనన్న భయంతో పలుకలేదేమోనని క్షణం ఆలోచించాడు. కాని అందుకు ఆస్కారం లేదు. ఆమె చదువుకున్నది. ఇంటర్ ప్యాసైంది. దూరపు బంధువయినా దగ్గిర పరిచయం వున్నది వాళ్ల కుటుంబంతో. వాళ్ల అన్నయ్య తనకు ముఖ్య స్నేహితుడు...... అరగంట గడిచింది మీనాక్షి తిరిగి అటు రాలేదు. పెళ్లివారిల్లు కోలాహలంగా వున్నది. శేఖరం నెమ్మదిగా అడుగులేసుకుంటూ వరండాలో కొచ్చాడు. మల్లిక్ కనుపించాడు

"ఏరా శేఖరం ఎక్కడికెళ్లావ్?" మల్లిక్ అడిగాడు భుజం తట్టుతూ.

"దొడ్లో వున్నా" చేతిలో పెట్టాడు ప్యాకెట్.

"ఏంవిటది?" విప్పుతూ అడిగాడు.

"మీనాక్షికి పెళ్ళి బహుమతి" లేచి నవ్వు తెచ్చుకుంటూ అన్నాడు ప్రక్కకి చూస్తూ.

"అబ్బో చాలా ఖరీదేనే" మడత విప్పి చూస్తూ అన్నాడు.

"నీ చెల్లెలికివ్వు. నేను వెడతా" పోబోయాడు.

"అదేమిట్రా నువ్వే యివ్వు. అయినా ఎక్కడికెడతావ్?"

"క్లారెన్స్ హోటల్‌లో మిత్రుడున్నాడు. పాపం జ్వరం తగిలిందతనికి ప్రయాణంలో. నే దగ్గరవుండాలి" పచ్చి అబద్ధమాడాడు.

"మరయితే రాత్రికి భోంచేసి వెళ్ళు" బ్రతిమాలాడు.

"కాదులే వీలుంటే రేప్పొద్దున్నే వస్తా"-ఇక ఏమీ అనలేక పోయాడు మల్లిక్.

శేఖరం ఆలోచించుకుంటూ, నెమ్మదిగా నడుస్తూ గది చేరుకొన్నాడు. డ్రెస్ మార్చాడు. మంచం మీద వ్రాలాడు...గత అనుభవాలు జ్ఞప్తికొస్తున్నాయి. సరిగా ఏడాది క్రితం......మీనాక్షి, వాళ్ళ అమ్మ మద్రాసు వచ్చారు. అమ్మ ఆస్పత్రిలో చేరింది చికిత్స కోసం. తనభార్య పురిటి కెళ్ళింది. ఒంటరి జీవితం... లంకంత కొంప, పెద్ద తోట, అవరణ...ఆ సమయంలో తన ఇంట్లో దిగారు మీనాక్షి, వాళ్ళ అమ్మ! మీనాక్షికి అప్పుడు పదహారేళ్లు. మిసమిసలాడే యవ్వనం. చక్కని అందమైన అవయవ నిర్మాణం. చామన చాయ. ఎప్పుడూ నవ్వుతూ వుండేది. మొహంలో కళ తొణికిసలాడేది. ఉల్లిపొరవంటి పెదవులు, ఒక మోస్తరు కోలముఖం, నునుపైన చెక్కిళ్ళు, పెద్ద పెద్ద కళ్ళు...ఎంతో అందంగా వుండేది... ఒచ్చిన వారంరోజులకి..

* *

"ఆస్పత్రికెళ్లి వచ్చావా మీనాక్షీ?" రేడియో స్విచ్ ఆన్‌చేస్తూ అన్నాడు శేఖరం.

"ఆఁ ఇప్పుడే" అంటూ కాఫీ, టిఫిన్ పట్టుకొచ్చింది.

"పాపం రోజూ నీకీ శ్రమ ఎందుకు?" ఆమెవంక చూస్తూ నవ్వుతూనే అడిగాడు. ఆరబోసుకున్న జుట్టు, కాటుక కళ్ళు, చిరునవ్వు లొలికిస్తున్న పెదవులు, ముత్యాల పలువరస, అతనికి అదో ఆకర్షణ కలిగిస్తున్నాయి.

"శ్రమేమిటి? మధ్యాహ్నంపూట మీ అవిడ రోజూ కాఫీ టిఫిన్ యిచ్చేది కాదా?" తలుపు కానుకుని వయ్యారంగా నుంచుని కళ్లు త్రిప్పుతూ అన్నది. ఏం చెప్పాలో తోచ లేదు.

"మా అవిడ చేయడం నువ్వు చేయడం ఒకటేనా?" రేడియో సౌండు పెద్దదిచేస్తూ అన్నాడు.

"కాకూడదా?" ధ్వని తగ్గించేందుకు ఒక 'నాబ్' మీద చెయ్యివేసింది ముందుకు వంగి. శేఖరం దగ్గరకు జరిగాడు. ఉఫ్ మని వూదాడు కొంటెగా. ఆమె ముంగురులు చెదిరిపోయాయి. ప్రక్కకి తిరిగి అతని కళ్లలోకి చూసింది. నవ్వింది సిగ్గుతో. శేఖరానికి తనను మీనాక్షి ఆహ్వానిస్తున్నట్లు తోచింది.

"నువ్వు చాలా అందంగావున్నావ్ మీనాక్షీ" సూటిగాచూస్తూ అన్నాడు.

"బలేవారే. కవిత్వం కూడా వచ్చా?" కొంటెగా అన్నది జుట్టు చేతితో దువ్వుతూ. శేఖరానికి ధైర్యం కలిగింది. ఆ ఒంటరి సమయం, ఆమె అందం, మాటల ధోరణిచూసి అందుబాటులో వున్నదనుకున్నాడు. మానవ సహజమైన వాంఛ రేకెత్తింది.

"మీనాక్షీ..." ఆమె మెడచుట్టూ చేతులువేసి దగ్గరకు లాక్కున్నాడు. అందుకోసమే ఆరాటపడుతున్నట్లు మీనాక్షి అతని ఒడిలో వాలింది. అతను ఆమెపెదవులు గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు. ఆమె తన జుట్టుతో అతన్ని కప్పేసింది; బిగువైన వక్షోజాలకు అతని తల నొక్కుతుంటూ. అతని శరీరంలో రక్తం పరుగులెత్తింది. ఆమెకు మైకం క్రమ్మినట్లయింది. కళ్ళు మూసుకున్నాయి.

* *

"ఇక నాలుగు రోజులేగా నువ్వు వుండేది" ఒకవెన్నెల రాత్రి ఆమెను గాఢంగా కావిలించుకుంటూ అన్నాడు బాధతో.

"ఏం ఎలా వున్నది మీకు?" చిక్కుప్రశ్న వేసింది.

"ఎలా చెప్పను మీనూ? నన్ను పరీక్షిస్తా వెందుకూ? నువ్వు వెళ్ళిపోతూవుంటే నాకు నిజంగా రంపాలతో కోస్తున్నట్లనిపిస్తోంది. మీనూ... అబ్బా" ఆమెను పెనవేసుకుని కళ్లు ముద్దెట్టుకుంటూ అన్నాడు.

"నాకుమాత్రం లేదూ?" అతని జుట్టు సర్దుతూ చెంపలు రాస్తూ మెడమీద గిలిగింతలు పెట్టింది.

"నిజంగానా మీనూ?"

"నిజం. నమ్మండి. మగవాళ్ళు ఇట్టే బయట పడిపోతారు. ఆడవాళ్ళు పైకి నవ్వుతూ లోపలే బాధ అణచుకుంటారు. దుఃఖం దిగమ్రింగుకుంటారు. మీవంటి మనిషినే నేను. మీలాగే నేనూ నిండు హృదయంతో వాంఛించాను. ఇప్పుడు విడిపోతూవుంటే నాకుమాత్రం బాధగా వుండదూ చెప్పండి" పైకి లేచి గోడ

కానుకుని అతని తల ఒడిలో పెట్టుకుని బుగ్గలు వొత్తుతూ అన్నది.

"నీ ముక్కు, నునుపైన పాల చెక్కిళ్ళు, పల్చని పెదవులు, నన్ను జీవితాంతం వేధిస్తూనే వుంటాయి" ఆవేదనతో అన్నాడు. రెండు కన్నీటి చుక్కలు ఆమె నున్నితమైన బుగ్గలపై పడ్డాయి. మీనాక్షికి కూడా బాధ కలిగింది.

"ఛ... ఎందుకు? ఇంకా నాలుగు రోజులుంటాగా?" అతని కళ్ళు తుడిచింది పమిటతో.

* *

ఆస్పత్రినుంచి విడుదలై వచ్చింది మరునాడు నరసమ్మ, ఇంకా పది రోజులుండాల్సి వచ్చింది రోజూ వెళ్లి మందు తెచ్చుకునేందుకు.

"మీ అమ్మకు తెలిస్తే?" ఒక రోజు అన్నాడు ఆమె బుగ్గలు సాగదీస్తూ సోఫాలో కూర్చుని. ఆమె అతని ఒళ్ళోకి వాలింది. జడ ముందుకు లాక్కుంది. గులాబి తీసి వాసన చూపింది. అతనికి మత్తెక్కింది.

"అబ్బ ఎందుకిలా రెచ్చగొడుతావ్? ఒక్కొక్క మధురానుభూతి తలుచుకున్నప్పుడల్లా, శరీరాన్ని చీల్చి వేస్తుంది. యమయాతనలు పెడుతుంది. గుండెలు బ్రద్దలు చేస్తుంది" ఆమెను ముద్దుపెట్టుకుంటూ అన్నాడు.

తలుపు దగ్గిర నడిచిన చప్పుడయింది. ఖంగారుపడి లేచారు. శేఖరం మేడ మీదికి పరుగెత్తాడు. మీనాక్షి తలుపుతీసి చూసింది నెమ్మదిగా భయపడుతూ. తల్లి నరసమ్మ నుంచుంది. తీక్షణంగా చూసింది మీనాక్షి వైపు. లోపలకు అడుగు వేసింది.

"ఇలా....రా....." పిలిచింది. మీనాక్షి వణకి పోయింది. మాట రాలేదు. ముచ్చెమటలు పోశాయి.

ఏకాంత పఠనానికి



కొక్కోక శాస్త్రం: వశీకరణము, వివిధరతి భంగిమలు, అత్యంత ఉపయుక్తమైన అనేక ఇతర వ్యాసాలతో, ఇదివర కెన్నడూ మీరు చదివి ఉండని విషయాలతో నిండి వుంది.

పడకగది చిత్రాలు: స్త్రీత్వంలోని సౌందర్యాన్ని వివిధ భంగిమల్లో చూడదలచుకుంటే, 50 ఫోటోల సెట్టుకు నేడే ఆర్డర్ చేయండి.

పై రెండూ కలిపి రూ. 6.

H. H. STORES (A. M.)
Post Box 5I, Meerut U. P.

"నిన్నే" మళ్ళీ పిలిచింది నరసమ్మ.

"వ...స్తు...న్నా" దగ్గిరకొచ్చింది. తల వంచుకొని నుంచుంది నేరం చేసిన దానిలా.

"నాశనం కాదలచుకున్నావా?"

మాట్లాడ లేదు.

"పరువు మర్యాద లైవూ?"

జవాబు లేదు.

"మందూ వద్దు; మాకూ వద్దు. బట్టలు సర్దు. రాత్రికి పోదాం. ఇదా ఇన్నాళ్ళు సాగించింది? నా అనుమానం నిజమైంది."

పలుకలేదు మీనాక్షి. గప్‌చిప్‌గా వెళ్ళిపోయింది. ఇదంతా పైనుంచి చూస్తూనే వున్నాడు శేఖరం. క్షమాపణ చెప్పుకొందా మనుకొన్నాడు. కాని అభిమానం, పౌరుషం అడ్డొచ్చాయి.

* *

"వెళ్ళివస్తాం నాయనా" విధి లేక నవ్వుతూ అన్నది నరసమ్మ.

"ఆఁ...మీ ఆరోగ్యం గురించి వ్రాస్తూ వుండండి" ఏదో గౌరవం కోసం అన్నాడు. మీనాక్షి దీనంగా చూసింది. కళ్ళనీళ్ళొచ్చాయి శేఖరానికి. ఆపుకున్నాడు అతి కష్టం మీద...

* *

మధురానుభూతుల స్మరణ పూర్తయింది శేఖరానికి. మళ్ళీ యీ ప్రపంచంలో కొచ్చాడు. అటువంటి మీనాక్షి, యిలా మారిపోయిందా? నిజంగానా? ఎంత ఆశించాడు! ఎంత పొరబడ్డాడు!

తలుపు తెరుచుకున్న చప్పుడయింది. తలెత్తి చూశాడు, నమ్మలేక పోయాడు. అప్సరసలా ప్రత్యక్షమైంది మీనాక్షి బెనారస్ చీరెలో మెరిసిపోతూ. కాళ్ళకు పారాణి, తలనిండా పూలు, కళ్ళకు కాటుక, చిన్న బొట్టు. నవ్వుతోంది, నెమ్మదిగా గడియ పెట్టింది. మతిపోయినట్లయింది శేఖరానికి.

"మీనూ......." ఆశ్చర్యంతో అన్నాడు లేస్తూ.

"ఏం తెల్లబోతున్నారు? రాకూడదా?" దగ్గిరగా వచ్చింది.

"కొంప మునగదూ?"

"అంత తెలివి తక్కువగా వస్తానా?" అన్నది.

"ఏంవిటీ ధైర్యం?" అన్నాడు.

"ఫరవాలేదు" ముక్కు కొంటెగా వొత్తింది.

"వెళ్ళిపో మీనూ...తప్పు కాదూ? ఇప్పుడు నీకు పెళ్లయింది. పరాయి దానివి" నిజంగా సదుద్దేశంతోనే చెప్పాడు.

"ఈ వ్రతం ఎప్పటినుంచీ? అయినా మీరు నన్ను కోరింది మీకు పెళ్ళి కానప్పుడా? మీరు చేసింది రైటు నే చేసేది తప్పూనా? ఇటు చూడండి....యీ పేదరాలిమీద మీ కెంత సానుభూతి! ఎంత ఖరీదైన బహుమతి తెచ్చారో! మరి ప్రతిఫలం యివ్వకుండా వుండటానికి మనసెలా వొప్పుతుంది నాకు చెప్పండి" అతన్ని ముద్దు పెట్టుకుంది. వెనక్కి వాలింది. చేతులతో లాక్కునేవరకు శేఖరం సందేహించాడు. ఇక నిలువ లేక పోయాడు....

పావుగంట గడిచింది. మళ్ళీ ఒక్కసారి అతనికి దివ్యమైన అనుభవం. పూర్తి సంతృప్తి. అత్తరు పన్నీరు ఘుమఘుమ, పూలచెండ్ల సౌరభం, శీతాకాలపు సంధ్యా సమయం, విశాలమైన గది, అన్నీ వెనుక తన యింటిలోని అనుభవం వలెనే తోచింది.

"వెళ్లొస్తా" ఇంకొక్కసారి చివరి సారిగా ముద్దెట్టుకుంది చీరె సర్దుకుంటూ.

"అసలెలా వొచ్చావ్ మీనూ?" సందేహం తీర్చుకోవాలని అడిగాడు.

"రిస్టువాచీ కొనుక్కొస్తానని చెప్పొలెండి. నిజంగా కొంటా యిప్పుడు వెళ్ళి, క్రింద హాలులో నా కోసం మా మేనత్త కూతురు సరోజ ఎదురు చూస్తూ వుంది."

"ఆఁ...అయ్యో బాబోయ్!" గాభరా పడ్డాడు. నవ్వింది మీనాక్షి.

"గాభరా ఎందుకు? అదేమంత పిచ్చిదికాదు. దానికి అంతా తెలుసు. అంతేకాదు...నాకన్న ఒక మెట్టు ఎక్కువే అనుభవం దానికిటువంటి వాటిల్లో" నవ్వుతుంటూ వెళ్ళిపోయింది.

అమాంతం శేఖరానికి ఆమెపై గంపెడు జుగుప్స కలిగింది. ఆమెను గురించి ఏర్పరచుకున్న భావాలన్నీ ఒక్కసారిగా తొలగి పోయాయి. ఆమె ప్రవర్తన, స్వభావం, ఎటువంటివో క్షణంలో వూహించాడు. ఇక ముందు ఆమె కాపురం ఎలా వుంటుందో కూడా చిత్రించుకున్నాడు.

"ఛీ....ఆడదానిని తన గుత్తసొత్తుగా, తనతో ఆమెకు ఏదో విడదీయలేని బంధం వున్నట్లుగా భ్రమించడంకంటే, పురుషుడుచేసే ఘోర తప్పిదం మరొకటి లేదు" చీదరించుకున్నాడు. ఆమెను మరచిపోవడానికే నిశ్చయించు కున్నాడు.

మానవ మనస్తత్వం చాలా చిత్రమైనది! ఆనాడు — పెళ్ళి సమయంలో, తను పిలిచినప్పుడు రానందుకు—శేఖరం చాలా బాధపడ్డాడు. ఈనాడు, తనంత తానుగా వచ్చినప్పుడుగూడా బాధపడు తున్నాడు. నీతి దప్పిన దాన్నిగా మీనాక్షిని చిత్రించుకొన్నాడు. నీతిపంతంగా ఉండాలనుకొన్నప్పుడూ, నీతి తప్పినప్పుడు గూడా ఆమె శేఖరం దృష్టిలో, విచిత్రమైన స్థానాన్నే పొందింది. ఆమా ఎలావుంటే, అతనికి నచ్చుతుందో ఎవ్వరూ చెప్పలేరు. ★